

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 321 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 18, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# రహస్య ఒప్పందాలతో రాజకీయ నాయకులు





గ్రూప్ 1 అక్రమాలపై పోరాడాల్సింది విద్యార్థులా ప్రతిపక్షాలా!

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే వైఖరి ప్రదర్శిస్తున్నాయి

కాంట్రాక్ట్ పనులపై ఉన్న శ్రద్ధ ప్రజాసేవపై లేదు

ప్రభుత్వాల చిత్తశుద్ధి కనుమరుగైపోతుంది

ప్రశ్నిస్తున్న వ్యక్తులను పగబట్టడంలో రాటు తేలిపోతున్న ప్రభుత్వాలు

ప్రతి వ్యాపారంలో పార్టీలకు అతీతంగా పెట్టుబడులను నడుస్తున్నాయి

దేశవ్యాప్తంగా విద్యా సంక్షేమం పడిపోతుంది

కష్టపడి తెచ్చుకున్న సొంత రాష్ట్రాలలో కష్టాలు ఎక్కువవుతున్నాయి

పార్టీలు వేరవుతున్న రాజకీయ నాయకులందరూ ఒకటే

ప్రజల బతుకులు బాగుపరచలేని రాజకీయ నాయకులు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్( జై భీమ్ డెస్క్)

ప్రభుత్వాలు అమలు పరచాలనుకుంటున్న ప్రతి పనులకు గాను న్యాయస్థానాలలో కేసులు వేయబడుతున్నాయని డాక్టర్ బరిగెల శివ ఉన్నపాటుగా విమర్శించారు. ప్రధానంగా పార్టీలతో సంబంధం లేకుండా కొంతమంది రాజకీయ నాయకులు పైకి సహవాసాన్ని కొనసాగిస్తూ వ్యాపారాలు చేసుకుంటున్నారని పరిశ్రమల నిర్మాణాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలలో హార్దిక పెట్టుబడులు పెట్టుకుంటూ అధికారంలో ఉన్న వ్యక్తులతో ప్రతిపక్ష నాయకులు రహస్య ఒప్పందాలను కుదురుచుకుంటూ కుటుంబ సభ్యుల పేర్లు మీద బినామీల పేర్ల మీద పేరు మోసిన వ్యాపారాలు చేస్తూ అక్రమంగా సంపాదనను

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



## మాస్టర్ పాలనలో మహనీయులు

పోలీస్ శాఖలో భారీగా పెను మార్పులు సంభవిస్తున్నాయి

రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్ పాలన నిర్ణయాలు అద్భుతం

పోలీస్ శాఖ విలువలను ఉన్న పాటుగా పెంచుతున్నారు

సమాజ శ్రేయస్సు కోరుకునే అధికారులలో ముఖ్యులు

3

## హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో ఈడీ తనిఖీలు

హైదరాబాద్, అక్టోబర్17(జై భీమ్ న్యూస్) :

హైదరాబాద్ నగరంలోని పలు ఫారెక్స్ సంస్థలపై ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి లైసెన్స్ లేకుండానే ఈ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయనే ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు జరిపారు. గతంలో ఆర్బీఐ అధికారులు జరిపిన సోదాల్లో ఈ సంస్థల్లో అవకతవకలు వెలుగుచూడటంతో, ఈడీ కూడా తనిఖీలు చేపట్టింది. ఆర్బీఐ అనుమతులు లేకుండా, బోగస్ పత్రాలతో ఈ సంస్థలు నిర్వహిస్తున్నట్లు సోదాల్లో తేలింది. కొన్ని ఫారెక్స్ సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారం చేస్తున్నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. పలు సంస్థలు ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈడీ పేర్కొంది. ఈ దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లతో పాటు రూ. 11.99 లక్షల నగదు, రూ. 26.77 లక్షల విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.



## ఉత్తమమైన సేవలు ఉన్నత స్థాయికి వన్నెతెస్తాయి

శాంతి భద్రతలను రక్షించడంలో తెలంగాణ పోలీస్ ముందుకు సాగుతుంది

సుస్వర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా పోలీస్ ఉన్నతాధికారులు

రాష్ట్ర ప్రయోజనాలను రక్షించడంలో పోలీస్ పాత్ర కీలకం

ఉన్నతాధికారుల ప్రణాళికలు ఉన్నతంగా ఉన్నాయి

3

## బీసీ బిల్లును అడ్డుకున్న పాపం బీజేపీదే

బిల్లును అడ్డుకోవడంవల్లనే బీసీ బంద్

బంద్‌కు పూర్తి బాధ్యత బీజేపీదే

దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

బిజెపిని డిమాండ్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి

7





2

## బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్



2

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు

రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2

## నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

3

యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్



## ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

హైకోర్టుకు వివరించిన ఇసి తరపు లాయర్

3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# రహస్యం ఒప్పందాలతో రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

సంపాదించుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు.ఒకవైపు ప్రజాధనాన్ని దుర్వినియోగపరచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తుంటే మరోవైపు రాజకీయ నాయకులు వ్యక్తిగత వ్యాపారాలను అభివృద్ధి చేసుకొనుట కొరకు రాజకీయ పదవులను అడ్డుగా పెట్టుకుని అనేక వ్యాపారాలకు పెద్దపీట వేసుకుంటున్నారని అలాంటి నాయకుల పట్ల విద్యార్థి మేధావులు నిరుద్యోగ మేధావులు ప్రజాసంఘాలు ఎప్పటికప్పుడు పసిగట్టాలన్నారు.నిరుద్యోగ యువతను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని తెలుపుతూ రాజకీయ పరిపాలన అవలంబించబడుతున్న ప్రతిచోట ప్రధాన నాయకులు ప్రజాసేవను పూర్తిగా మర్చిపోతున్నట్టుగా కనిపిస్తుండడం విచారకరమన్నారు. ప్రజారక్షణకు దూరంగా జీవిస్తున్న ప్రజలు కోట్లల్లో పెరిగిపోతున్నారని వాళ్లను పట్టించుకోవడంలో గ్రామస్థాయి నాయకులు మొదలుకొని మండల స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు పూర్తి నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని తెలిపారు.ప్రజలకు దక్కాల్సిన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై విద్యార్థి మేధావులు సమాజాన్ని ప్రభావితం చేయాలన్నారు.ప్రభుత్వాలే కావాలని ప్రజల్ని విసిగిస్తూ ప్రజల్ని సతాయిస్తూ నాసిరకపు పాలనను అందిస్తుండడం వల్ల సాధారణ ప్రజల జీవన అభివృద్ధి సాధారణ ప్రజల జీవనమనగడ పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాయకుల తీరుకు ప్రజాసేవకు ప్రభుత్వాల పరిపాలనకు ఏమాత్రం పొంతన లేకుండా పోవడంతో ప్రభుత్వాలను పాలిస్తున్న నాయకుల తీరును అర్థం చేసుకోవడానికి సామాన్య ప్రజలకే కాదు మేధావులకు కూడా అంతుచిక్కకపోవడం ప్రశ్నార్థకంగా మారిపోయింది అన్నారు.పత్రాల రూపంలో విడుదల చేస్తున్న జీవోలకు విరుద్ధమైన పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వాలు అలాంటి పత్రాలన్నీ ప్రభుత్వ కార్యాలయాలలో శాశ్వతంగా నిలిచిపోతాయని ఎందుకు గమనించలేకపోతున్నారన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యను పట్టించుకునే నాయకులు చాలా తక్కువగా ఉన్నారని ప్రజా సమస్యల పరిష్కార మార్గాలను చూపించే రెండవ స్థాయి నాయకులు మరి తక్కువ అయిపోయారని అలాంటి పాలనకు అనుగుణంగా మారిపోతున్న నాయకులను ప్రజలు గుర్తించుకుంటారని తెలియజేశారు.గ్రూప్ 1అక్రమాలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి పరిశోధక ఉద్యమకారులను గౌరవించుకోవాలన్నారు.ప్రస్తుతం గ్రూపు 1 అవకతవకలపై జరుగుతున్న పోరాటాల్లో సగం మంది ప్రభుత్వానికి కోవర్ట్ వ్యక్తులుగా పనిచేస్తున్నారని దానివల్ల ఉద్యమం నీరు కారిపోతుందని విద్యార్థి మేధావులు బాధ వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.అదే సందర్భంలో కలిసి వచ్చిన ప్రతి పక్ష నాయకులను కలుపుకొని పోరాటం చేస్తున్న విద్యార్థుల ఉద్యమాలను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అణిచివేస్తూ నీరుగారుస్తుందని తీవ్రంగా విమర్శించారు.న్యాయస్థానాల తీర్పు కోసం ఎదురుచూస్తున్న విద్యార్థి మేధావులకు ప్రభుత్వంతో రహస్యమైన ఒప్పందాలను కుదుర్చుకున్న వ్యక్తులను గుర్తించలేకపోతున్నారని అలాంటి వాళ్ల వల్లే ఉద్యమ తీవ్రతకు భంగం కలుగుతుందని గుర్తు చేశారు.చేసే పోరాటంలో నిజాయితీ కనపరుస్తున్న కొంతమంది విద్యార్థులు అణిచివేతకు గురి చేయబడుతూ ఉద్యమ భారంతో పాటు సమాజ భారాన్ని సామాజిక భారాన్ని సామాన్య ప్రజల హక్కుల భారాన్ని మోస్తున్నారని గుర్తు చేశారు.హక్కుల రక్షణ కోసం పోరాడుతున్నది మాత్రం ముమ్మాటికి విద్యార్థులేనని అలాంటి విద్యార్థులు నిరుద్యోగులుగా మారిపోయి కూలి నాలి చేసుకుంటూ జీవనం గడపాల్సిన పరిస్థితులను ప్రభుత్వాలు తీసుకువస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు. ఏ నాయకునికైనా వ్యాపారం పైన ఉన్న శ్రద్ధ ప్రజాసేవపై లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికలు అనగానే మొట్టమొదటగా సహకారం కోరేది యువతనేనని అలాంటి యువత ప్రజలకు మోసం చేస్తున్న నాయకులపై ప్రత్యేకమైన నజర్వేయాలని తెలియజేశారు.ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికలు ప్రజాస్వామ్యవాదానికి అహంకార రాజరికపోకడకు మధ్య జరుగుతున్న పోరుగా భావించాలన్నారు.ఒకవైపు ఎన్నికలు జరుగుతున్నాయన్న సోయే లేకుండా ఇంతటి దరిద్రపు రాజకీయాలకు పాల్పడుతుండడం అది కూడా ప్రజలు ఏమనుకుంటారోనని కనీస బాధ్యత లేకుండా ప్రధాన నాయకులు కనపరుస్తున్న తీరు పట్ల ప్రజా సంఘాలు తీవ్రంగా ఆగ్రహంలో ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు బీసీ రిజర్వేషన్ల హక్కులపై జరుగుతున్న బందును సంపూర్తిగా విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వాలే అసెంబ్లీలో ప్రతిపాదించి ఆమోదించిన అంశాలకే విలువ లేకపోతే ప్రభుత్వాల మొద్దు బారినతనం ఎంత పై స్థాయికి చేరిపోయిందో ఊరికే తెలిసిపోతుందన్నారు.రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం కుల రాజకీయాలను పెంచి పోషిస్తుండడం ఏంటని ప్రశ్నించారు.పొద్దున లేవగానే రాజకీయ పార్టీలన్నీ ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం అంటూ ఒకరిపై ఒకరు విపరీతమైన నిందలు వేసుకోవడం సహజంగా జరిగిపోతూనే రాత్రి కాగానే అన్ని పక్కన పెట్టి రహస్య సమావేశాలలో వ్యాపారాల లావాదేవీలపై మంతనాలు జరుపుకుంటూ ఉండడం చూడముచ్చటగా ఉందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఒప్పందాలతో కాంట్రాక్టులు పొందుకుంటున్న వ్యక్తులు ఎవరో రాష్ట్ర ప్రజలు గమనించాలన్నారు.స్థానిక వ్యక్తుల కన్నా స్థానికేతరులకే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా ప్రాధాన్యత దక్కడాన్ని తెలంగాణవాదులు ఉద్యమకారులు ఏమాత్రం సహించలేకపోతున్నారని మండిపడ్డారు.యువతకు నిత్యవసరాలను తీర్చుకునే అవకాశాలను కూడా ప్రభుత్వాలు కల్పించలేకపోతుండడం విడ్డూరమన్నారు.దేశవ్యాప్తంగా వ్యాపారాల సంపద కోసం ప్రభుత్వాలు ప్రతిపక్షాల మధ్య రహస్య ఒప్పందాలు కుదురుచబడుతున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.పైకే ప్రజల మధ్యలో శత్రుత్వాన్ని కొనసాగిస్తూ అంతర్గతంగా హార్దిక లావాదేవీలలో అంతా ఒకటేట్క మూకుమ్మడి సంపదనం సంపాదించుకుంటున్నారని హెచ్చరించారు.కేవలం వ్యాపారాల అభివృద్ధి కోసమే రాజకీయాలు చేస్తున్న నాయకులు దినదినానికి పెరిగిపోతున్నారని అన్నారు.అసలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఏం జరుగుతుందో మేధావులకే తెలియకుండా పోతుందని అన్నారు.ప్రభుత్వాలకు అనుసంధానంగా పనిచేస్తున్న వ్యాపారస్తులు పైసలను పోగు చేసుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.ప్రజాసేవను గిట్టని వాళ్లే రాజకీయ నాయకులుగా చలామణి అవుతున్నారని ప్రత్యక్షంగా హెచ్చరించారు.ప్రభుత్వ వ్యవస్థలలో పదోన్నతులలో అక్రమాలు, బదిలీలలో అక్రమాలు పోస్టింగులలో అక్రమాలు మొత్తంగా ప్రస్తావించాల్సి వస్తే నిజాయితీపరులు మరుగునపడుతూ అవినీతిపరులు అక్రమార్కులు ఉన్నతమైన పదవులలో కొనసాగుతూ రాజకీయ నాయకులకు వ్యాపారస్తులకు మధ్య రహస్య ఒప్పందాలను కుదురుస్తూ ప్రభుత్వ వ్యవస్థలను అందరూ కలిసి నాయకులు అధికారులు ప్రభుత్వాలు కనుమరుగు చేయడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని ప్రస్తుత రాజకీయాలు తెలియజేస్తున్నాయన్నారు.పైస ప్రభావంతో కూడిన రాజకీయాలు రాజ్యాంగ విరుద్ధమని ప్రజాస్వామ్య విరుద్ధమని తెలిసినప్పటికీ అన్ని వ్యవస్థలు అన్ని రాజకీయ పార్టీలు రహస్య ఒప్పందాలతో రాటు తేలిపోతూ ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నాయని హెచ్చరించారు.

# భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా విక్రయాలు చేయాలి






## వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ బాణాసంచా వ్యాపారులకు కీలక సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ మాత్రమే బాణాసంచా విక్రయాలు చేయాలని ఆయన సూచించారు. శుక్రవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో బాణాసంచా విక్రయదారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అగ్నిమాపక మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతులు, అగ్నిమాపక శాఖ నుండి ఎన్ఓసి పొందాలని చెప్పారు. ప్రైవేట్ స్థలాల్లో వ్యాపారం చేయాలంటే స్థల యజమాని అనుమతి పత్రం, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత అధికారుల అనుమతి అవసరమని తెలిపారు. అలాగే పక్కా భవనాల్లో విక్రయాలు జరపాలనుకునేవారు ఇరుపక్కల గృహ యజమానుల అనుమతితో పాటు భవన బ్లూప్రింట్, ?800 ప్రభుత్వ బ్యాంక్ చలాన్ సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విక్రయాలు జరిగే ప్రదేశంలో ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలి. వీలైనంతవరకు వ్యాపారం ఇరుకు ప్రదేశాల్లో కాకుండా విశాలమైన ప్రదేశాల్లో నిర్వహించాలి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందుకోసం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపడతారని తెలిపారు. దీపావళి వేడుకల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. చిన్నారులు బాణాసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణలో ఉండాలి. తగిన జాగ్రత్తలు పాటించి, సురక్షితంగా పండుగను ఆనందంగా జరుపుకోవాలి. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారులు సుదర్శన్ రెడ్డి, రేమాండ్ బాబు, శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవి ఈ., ఎస్పీ శుభం, ఏసీపీలు జితేందర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నర్సింహారావు, ఇన్‌స్పెక్టర్లు, బాణాసంచా వ్యాపారులు పాల్గొన్నారు.

# బిసి బంద్‌కు మద్దతుగా సంఘాల ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న కృష్ణయ్య, కోదండరామ్

**హైదరాబాద్,అక్టోబరు17 (జై భీమ్ న్యూస్):**

బీసీ రిజర్వేషన్ల పరిరక్షణెళి ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస చైర్మన్ ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. శనివారం జరిగే తెలంగాణ బంద్‌లో పార్టీలు, సంఘాలకు అతీతంగా శ్రేణులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో అవార్డులు

## రాష్ట్రపతి ముర్మునుంచి అవార్డు అందున్న సెక్రటరీ గౌరవ్ ఉప్పల్

**న్యూఢిల్లీ, అక్టోబర్17(జై భీమ్ న్యూస్) :**

ప్రధాన మంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ రాష్ట్రం ఉత్తమ ప్రతిభ కనబర్చి.. అవార్డులు సాధించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులవిరీదుగా తెలంగాణ ప్రభుత్వం తరపున సెక్రెటరీ కోఆర్డినేషన్ డా. గౌరవ్ ఉప్పల్ అవార్డులను స్వీకరించారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం ఆది కర్మయోగి జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామ స్థాయి అధికారులను రాష్ట్రపతి సత్కరించారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి సన్మాన కార్యక్రమం జరిగింది. గిరిజన సాధికారత కార్యక్రమాలు %-% ఖఓ%-%ఏంఔఓంఔ, ఆది కర్మయోగి అభియాన్, జనభాగిరథి, ధర్తి ఆబా జన్ భగీదరి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మంత్రిత్వ శాఖలు, అధికారులకు భారత రాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేశారు. ప్రధాన మంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ ఉత్తమ పనితీరు కనబరిచింది. జాతీయ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా గిరిజన సమూహాలకు న్యాయం చేయడం, వారు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేసి.. మూడో స్థానంలో నిలిచింది. అలాగే.. తెలంగాణలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ పి.విని సూపర్ కోచ్‌లు/రాష్ట్ర మాస్టర్ ట్రైనర్‌లలో ఒకరిగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.గౌరవ్ ఉప్పల్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం,ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు జితేష్ వి పాటిల్, వెంకటేశ్ ధోత్రే లు, ఆదిలాబాద్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మత్, ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సముజ్వల పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా గన్ కల్చర్

## పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
## రాష్టానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్టోబర్17(జై భీమ్ న్యూస్) :**

రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శుక్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విరీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెట్కెర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు. కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి కేబినెట్ ఆరడజను వర్గాలుగా విడిపోయిందని దెప్పిపొడిచారు. రాష్ట్ర ప్రభుత్వం అతుకుల బొంతలాగా మారిందని స్వయానా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి హయాంలోని 23 నెలల్లో ఏం సాధించారని విజయోత్సవాలు జరుపుతారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దు కోవాలన్న చందంగా.. కాంగ్రెస్ నేతలు అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నీళ్లు, నిధుల వాటాలు సాధించామని అన్నారు. హ్యామ్ మోడల్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణ జరుపుతామని హెచ్చరించారు. హ్యామ్ మోడల్ బోగస్ అని.. కవిరీషన్లు దండుకోవటానికే ఈ మోడల్ తీసుకువస్తున్నారని ఆరోపించారు. దీపావళికైనా హావిరీలు అమలు చేస్తారని ఎదురుచూసిన ప్రజలకు మళ్లీ నిరాశే ఎదురైందని మాజీమంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

## ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

**హైదరాబాద్, అక్టోబరు17 (జై భీమ్ న్యూస్) :**

హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడిరది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క ÷%-%రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

# కే.యూ స్కూల్ ఆఫ్ లెర్నింగ్‌లో ఎంబీఏ ,ఎంసీఏ కోర్సులకు స్పాట్ అడ్మిషన్లు

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

తెలంగాణ ఐసెట్ - 2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, 2025-26 విద్యా సంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం, కాంపస్ లోని కాకతీయ యూనివర్సిటీ స్కూల్ అఫ్ లెర్నింగ్ (కే.యు.ఎస్.ఎల్) లో ఎం.బీ.ఏ, ఎం.సి.ఏ కోర్సులలో కొన్ని సీట్ లు ఉన్నాయి అని. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 17 అక్టోబర్ 2025 నుండి 21 అక్టోబర్ 2025 వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఎం.బీ.ఏ, ఎం.సి.ఏ కోర్సులలో సీట్ లు రాని అభ్యర్థులు ఈ కళాశాలలో హాజరు కావచ్చు అని, సీట్ ల ఖాళీల వివరాలు కాంపస్ లోని కాకతీయ యూనివర్సిటీ స్కూల్ అఫ్ లెర్నింగ్ (కే.యు.ఎస్.ఎల్.) లో నోటీసు బోర్డు %స్త్రఅఎవ.అఅఎ.అఅ% వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అడ్మిషన్లు టీ.జీ.ఐ.సెట్ - 2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయి అని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి. సురేష్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ

**హైకోర్టుకు వివరించిన ఇసి తరఫు లాయర్**

**హైదరాబాద్, అక్టోబరు17 (జై భీమ్ న్యూస్) :**

బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంపై ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది విద్యాసాగర్ హైకోర్టుకు తెలిపారు. ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని గత విచారణ సందర్భంగా ఆదేశించినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల విడుదల చేసిన స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం రిజర్వేషన్లను మరోసారి ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ కూడా రాశామని.. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని వివరించారు. ప్రభుత్వం నిర్ణయం చెప్పడానికి 3 వారాల సమయం కావాలని ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. ఈక్రమంలో ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు 2 వారాల గడువు ఇచ్చి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

## అటవీ అధికారులపై గిరిజనుల దాడి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్17(జై భీమ్ న్యూస్) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాల్కైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

## మామునూరు ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి అదనంగా 90 కోట్లు మంజూరు చేసిన సీ.ఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

మామునూరు విమానాశ్రయ అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 90 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, రన్‌వే పొడిగింపు, లైటింగ్, సెక్యూరిటీ ఫెన్సింగ్ వంటి కీలక పనుల కోసం రాష్ట్ర 90 కోట్ల నిధులను మంజూరు ఇస్తూ జీవో జారీ చేసిందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల దీర్ఘకాల స్వప్నం అయిన మామునూరు విమానాశ్రయం త్వరలోనే పూర్తి స్థాయి కార్యకలాపాలు%స్త్ర% ప్రారంభించబోతోందని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత చొరవతో మరో అడుగు ముందుకు పడింది అని అన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూ సేకరణ నిమిత్తం ఇప్పటికే 205 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎయిర్పోర్ట్ అభివృద్ధి నేడు 90 కోట్లు విడుదల చేయడం పట్ల ఎమ్మెల్యే నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌పై చూపుతున్న దృష్టి అభినందనీయమని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.

## బంద్ ఫర్ జస్టిస్..నేడు రాష్ట్ర బంద్

**హైదరాబాద్,అక్టోబరు17 (జై భీమ్ న్యూస్):**

బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌ఉ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

## మాస్టర్ పాలనలో మహనీయులు

**పోలీస్ శాఖలో భారీగా పెను మార్పులు సంభవిస్తున్నాయి**
**రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్ పాలన నిర్ణయాలు అద్భుతం**
**పోలీస్ శాఖ విలువలను ఉన్న పాటుగా పెంచుతున్నారు**
**సమాజ శ్రేయస్సు కోరుకునే అధికారులలో ముఖ్యులు**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీ శివదర్ రెడ్డి ఐపీఎస్ ను జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల భద్రత,శాంతి, సమానత్వ పరిరక్షణలో పోలీసు శాఖ చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో పోలీస్ శాఖలో ఉన్నపాటుగా సమూల మార్పులు సంభవిస్తుండడం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమేనని అలాంటి సిద్ధాంతపరమైన నిర్ణయాలను రాష్ట్ర పోలీసు శాఖలో అమలుపరుస్తున్న డీజీపీని గౌరవించారు.సమాజం బాగు కోరుకునే అధికారులు చాలా అరుదుగా ఉంటారని అలాంటి వారిలో రాష్ట్ర డిజీపి శివధర్ రెడ్డి ఐపీఎస్ మొదటి వారని కితాబిచ్చారు.రాష్ట్ర పోలీస్ శాఖ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని డిజిపిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల ప్రవీణ్, వేల్పుల సంజయ్,కృష్ణ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమమైన సేవలు ఉన్నత స్థాయికి వన్నెతెస్తాయి

**శాంతి భద్రతలను రక్షించడంలో తెలంగాణ పోలీస్ ముందుకు సాగుతుంది**
**సుస్వర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నా పోలీస్ ఉన్నతాధికారులు**
**రాష్ట్ర ప్రయోజనాలను రక్షించడంలో పోలీస్ పాత్ర కీలకం**
**ఉన్నతాధికారుల ప్రణాళికలు ఉన్నతంగా ఉన్నాయి**



**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

జై భీమ్ సంస్థల వ్యవస్థాపకులు,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ,తెలంగాణ రాష్ట్ర అదనపు డీజీపీ మహేష్ భగవత్ ఐపీఎస్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. సమాజంలో శాంతి భద్రతలు, సామాజిక న్యాయం కోసం పోలీసు శాఖ చేస్తున్న సేవలను డాక్టర్ బరిగెల శివ ప్రశంసించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలకు విగతం కల్పించబడుతున్న సందర్భాలను రెప్పపాటులో సవరిస్తూ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రభావాన్ని ప్రజారక్షణ కోసం ఉపయోగిస్తుండడంలో అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్ ఐపీఎస్ ప్రత్యేకతను చాటుకుంటున్నారని ప్రశంసించారు.పోలీస్ శాఖ ప్రస్తుతం సాధిస్తున్న ఘన కీర్తిని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తున్న అదనపు డీజీపీని కలసి గౌరవించారు.శాంతిభద్రతల రక్షణలో పోలీస్ శాఖ సరైన నిర్ణయాలను తీసుకుంటుండటం శుభ పరిణామం.ఆలోచనలకు అనుకూలంగా విధుల పట్ల శ్రద్ధ కలిగి ఉండడం ఉన్నతాధికారుల లక్ష్యంగా భావిస్తూ అదనపు డీజీపీ రాష్ట్ర ప్రజల శాంతిభద్రతల కోసం పనిచేస్తున్నారని దానిని వృత్తిపరంగా ఆత్మగౌరవంతో కూడిన ఉన్నత అధికార సేవలుగా గుర్తిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల ప్రవీణ్, వేల్పుల సంజయ్, నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన నవీన్ యాదవ్

**యూసుఫ్ గూడ నుంచి భారీ ర్యాలీతో రాక**
**కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొన్నం, వివేక్**




**హైదరాబాద్, అక్టోబరు17 (జై భీమ్ న్యూస్) :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. నవీన్ యాదవ్ యూసుఫ్ గూడ నుంచి నామినేషన్ వేయడానికి భారీ ర్యాలీగా వెళ్లారు. ర్యాలీకి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ముఖ్య నేతలు తరలివచ్చారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తుండగా.. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. అలానే బీఆర్ఎస్ పార్టీ నుంచి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత బరిలో నిలిచారు. ఈ ముగ్గురు జూబ్లీహిల్స్ నియోజకవర్గం స్థానికులు కావడంతో ఉపఎన్నిక ఆసక్తికరంగా మారింది. మాగంటి సునీత మినహా మిగిలిన ఇద్దరు అభ్యర్థులు గత కొన్ని ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే పోటీ చేస్తూ వస్తున్నారు. అయితే స్థానికంగా ఈ ముగ్గురికి గట్టి పట్టుంది. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడకు చెందిన వ్యక్తి నవీన్ యాదవ్. ఈయన బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో డిగ్రీ పొందారు. ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ సిటీలో పేరున్న సోషల్ వర్కర్. నవీన్ యాదవ్ తొలిసారి 2014లో మజ్లిస్ పార్టీ తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి కేవలం 9 వేల పైచిలుకు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం చవిచూశారు. 2018లో ఇక్కడి నుంచే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి..భారీగానే ఓట్లు సంపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన నవీన్ యాదవ్.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్నారు. అప్పటి నుంచి పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో ముచ్చటగా మూడోసారి జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్నారు. ఈ సారి ఎలాగైనా గెలవాలనే దృఢ నిశ్చయంతో నవీన్ యాదవ్ ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ త్రోబాల్ అసోషియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా నవీన్ యాదవ్ కొనసాగుతున్నారు. ఈ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఎంఐఎం మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

## ఎయిర్పోర్ట్ భూసేకరణ పనుల పురోగతిపై రివ్యూ

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**






జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మామునూర్ ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు భూసేకరణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ల్యాండ్ అక్విజేషన్ రిటైర్డ్ ఓఎస్డి మనోహర్,అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా జాయింట్ జనరల్ మేనేజర్ తులసి మహాలక్ష్మి తో లైన్ డిపార్ట్మెంట్ లతో రివ్యూస్ సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటు నిర్మాణానికి 220 ఎకరాల వ్యవసాయ భూ సేకరణకు ప్రభుత్వం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని, ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ లో ఎయిర్పోర్ట్ నిర్మాణం అనేది వరంగల్ ప్రజల ఆకాంక్షాన్ని, హైదరాబాద్ తర్వాత అభివృద్ధి చెందుతున్న రెండో రాజధానిగా వరంగల్ ను పారిశ్రామికంగా అభివృద్ధి చెందుటకు మామునూర్ ఎయిర్పోర్ట్ భూసేకరణ పనుల పురోగతిపై రివ్యూ చేయడమైనది. ఈ సమీక్షలో మామునూర్ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి నీటిపారుదల శాఖ పరిధిలోని చెరువులు కుంటలు, ఎలక్ట్రికల్ హై పోల్స్, సెల్ టవర్స్ ఎత్తున భవనాలు ,చెట్లును గుర్తించి సంబంధిత శాఖల అధికారులు నివేదిలు అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ, వరంగల్ ఆర్డీవో ఇన్చార్జ్ విజయలక్ష్మి, ఖిలా వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్, ఆర్డిఓ ఆఫీస్ డీఏవో ఫణి కుమార్ ఎస్. ఇ. ఇరిగేషన్ వరంగల్ హెచ్.వి రాంప్రసాద్, మిషన్ భగీరథ డి.ఈ జీవన్, ఎన్పీ.డీ.సీ.ఎల్. ఏ.డి.ఈ చంద్రమౌళి, లీగల్ మెట్రాలజీ శ్రీనివాసరావు, డి.ఎఫ్.ఓ సృజన సర్వేయర్ రజిత సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# డి.సి.సి అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం ఉండేలా పునఃసంఘటనా కార్యక్రమం చేపడుతున్నామన్న ఏ.ఐ.సి.సి అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను మీరు సూచించండి. పార్టీ పునర్నిర్మాణంలో మీ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందిదన్న నవజ్యోతి పట్నాయక్ , నాగరాజు .. ఈ 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం ముందుకు వెళ్తున్నాం.. వరంగల్ జిల్లా డి.సి.సి ఎన్నికల ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు వరంగల్ జిల్లా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా, సంఘటన్ సృజన్ అభియాన్ %-% తెలంగాణ కార్యక్రమంతో టీ.పీ.సీ.సీ ఆదేశాల మేరకు హన్మకొండ డి.సి.సి భవన్ నందు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐ.పీ.ఎస్ అధికారి కే.ఆర్ నాగరాజులి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం. కాంగ్రెస్ పార్టీ ఆత్మలోని ఈ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టే ప్రయత్నంగా ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోంది.. ఈ సమావేశంలో ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్, టీ.పీ.సీ.సీ అబ్జర్వర్లు సునీత, వరంగల్ ఎం.పీ కడియం కావ్య, వరంగల్ జిల్లా డీ.సీ.సీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టి.పి.సి.సి ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ పాల్గొన్నారు.. ఏ.ఐ.సీ.సీ అబ్జర్వర్ నవజ్యోతి పట్నాయక్ మాట్లాడుతూ ఈ అభియాన్ ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డీసీసీస్) బలోపేతం చేయడం కోసం. జిల్లా అధ్యక్షుల ఎంపిక విధానంలో పారదర్శకత, నిబద్ధత, సామర్థ్యం





ఉండేలా పునఃసంఘటనా కార్యక్రమం చేపడుతున్నాం అని ఆయన వెల్లడించారు. డీసీసీ అధ్యక్షులను ఎంపిక చేసే క్రమంలో పార్టీ కార్యకర్తలు, మాజీ పదవిదారులు, ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, సివిల్ సొసైటీ సభ్యులు,సీనియర్ నాయకుల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ అభియాన్ ద్వారా అధికారం కేవలం కొంతమందికి మాత్రమే పరిమితం కాకుండా, ఎస్సీ,ఎస్టీ ఓ.బీ.సీ , మైనారిటీలు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు నాయకత్వావకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేయవచ్చునని . వినయంతో, దూరదృష్టితో, ప్రజల సమస్యల పట్ల నిబద్ధత కలిగిన నాయకులను మీరు సూచించండి. పార్టీ పునర్నిర్మాణంలో మీ పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రజలలోనుండి ప్రజానాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. ప్రతి జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నాం. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి నాయకుడితో వ్యక్తిగతంగా చర్చించి, వారి అభిప్రాయాలను టీ.పీ.సీ.సీ, ఏ.ఐ.సీ.సీ.కి పంపుతాం. ఈ విధానంతో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసులో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక. నాయకత్వం ప్రజల అభిప్రాయాలతో, ప్రజల అంగీకారంతో ఎంపిక అవుతుందంటే అదే నిజమైన ప్రజాస్వామ్యం. ఈ 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం ముందుకు వెళ్తున్నాం, అని అన్నారు. తరువాత తరువాత సమక్షంలో దరఖాస్తు ఫారమ్‌ను విడుదల చేసి, ఏ.ఐ.సీ.సీ, టీ.పీ.సీ. సీ అబ్జర్వర్లకు అందజేశారు. అనంతరం జిల్లా స్థాయి నాయకులతో వ్యక్తిగతంగా (సీక్రెట్‌గా) అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. సేకరించిన అభిప్రాయాలను టీ.పీసీసీకి సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# డి.సి.సి అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయినిని కలిసిన బీసీ సంఘాల నేతలు

**రేపటి బంద్ కి మద్దతు ఇవ్వాలని కోరుతూ గోడ పత్రిక విడుదల చేసిన ఎమ్మెల్యే,బీసీ నేతలు..**
**బీ.సీ,జే.ఏ.సీ బంద్‌కు హనుమకొండ డీసీసీ పూర్తి మద్దతు..**
**ప్రజలందరూ ఐక్యంగా మద్దతు తెలపాలని నాయిని రాజేందర్ రెడ్డి పిలుపు**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న బంద్‌కు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ జేఏసి ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని కలిసి కోరారు. ఈ మేరకు బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రేపు తెలంగాణ బంద్ కి సంబదించిన పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సమాజం హక్కుల కోసం, సామాజిక న్యాయం సాధన కోసం చేస్తున్న ఈ బంద్ చారిత్రాత్మక పోరాటం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకట్ట వేసింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే. బీజేపీ నైజం రాష్ట్ర ప్రజలకే కాదు, దేశం మొత్తానికీ బహిర్గతమైంది. ప్రజల హక్కులను అడ్డుకోవడం, సామాజిక న్యాయాన్ని నిరాకరించడం వారి అలవాటు. అందుకే ఈ బంద్ కేవలం బీసీల కోసం మాత్రమే కాదు న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు ముందుకు రావాల్సిన రోజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అఖిలపక్ష ప్రతినిధులు రాష్ట్రపతి, ప్రధానమంత్రిని కలవాలని పదేపదే లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసినా, కేంద్ర ప్రభుత్వం సమయం ఇవ్వడం లేదు. ఇది కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనం. ప్రజల హక్కుల కంటే రాజకీయ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు అని విమర్శించారు. హనుమకొండ జిల్లా ప్రజలందరూ, యువత, మహిళలు, సామాజిక సంస్థలు బీసీ బంద్ విజయవంతం చేయాలి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి చిత్తశుద్ధి ఉంది. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ఈ నెల 23న జరిగే కేబినెట్ సమావేశంలో ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీల హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమం న్యాయం కోసం చేసే యుద్ధం అందరూ ఐక్యంగా పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడుక సుమన్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్,వైస్ చైర్మన్ లు దాడి మల్లయ్య యాదవ్,వైద్యం రాజగోపాల్,శోభారాణి నాయకులు యుగేందర్ యాదవ్,రమేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు మెరుగ్గా ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హనుమకొండ వేలేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పీచరలోని సబ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

హనుమకొండ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వేలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పీ.హెచ్.సీ), పీచరలోని ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వేలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. వైద్యులు సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని





ఫార్మసీ గదిని తనిఖీ చేసి మందుల నిల్వలను పరిశీలించారు. మందులు సరిపోను నిల్వ ఉన్నాయా, ఎలా ఇండెంట్ చేస్తున్నారు, బీపీ, షుగర్, ఐరన్ పోలిక్ మాత్రలు ఇస్తున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు ఎంతమంది వైద్య సేవల నిమిత్తం వస్తున్నారని, ఓపీతోపాటు ప్రతిరోజు ఎన్ని టెస్టులు చేస్తున్నారని కలెక్టర్ ఆరా తీశారు. బిపి, షుగర్ నిర్ధారణ పరీక్షలు ప్రతిరోజు ఎంతమందికి చేస్తుంటారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ, ఓపీ, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది పనితీరు బాగుండాలని అన్నారు. ఫార్మసీలో సరిపోను మందుల నిల్వలను ఉంచాలన్నారు. అదేవిధంగా పీచరలోని సబ్ సెంటర్ ను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అక్కడ లేకపోవడంతో కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మేఘన, స్థానిక తహసిల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు కే.యూ పరిధిలో జరగాల్సిన పరీక్షలు వాయిదా

**జై భీమ్ న్యూస్ ( కే.యూ క్యాంపస్ ).**

అక్టోబర్ 18 (శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బి.సి. సంఘాలు పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో జరగాల్సిన ఎల్.ఎల్.బి., బి.టెక్., ఎం.ఎస్‌సి 5 ఇయర్ ఇంటిగ్రేటెడ్ (బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ), ఎం.టెక్., సి.ఎల్.ఐ.ఎస్.సి (దూర విద్య) పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల,ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. మిగతా అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని స్పష్టం చేశారు. మరిన్ని వివరాల కోసం విద్యార్థులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ %ఞఞఞ.ఓుఞ్‌అఓు.ఛఎ.అఅ% ను సందర్శించాలని సూచించారు.

## విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకం

**వైస్ చాన్స్‌లర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి**






**జై భీమ్ న్యూస్ ( కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ల పాత్ర అత్యంత కీలకమైంది" అని అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్. ఎస్) ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన అక్టోబర్ 17న ఉదయం విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతీయ జ్ఞానవ్యవస్థ ఏకీకరణలో ఎన్.ఎస్.ఎస్ అధికారుల పాత్ర ప్రాముఖ్యత సంతరించుకుందని, కొత్త విద్యా విధానం (ఎన్.ఈ.పి) అదే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యార్థులు పాఠ్యేతర కార్యక్రమాలపై దృష్టి సారించి, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, నైతిక విలువలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. నూతన ప్రోగ్రామ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గౌరవ అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ విద్యార్థుల డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి మాట్లాడుతూ, "విద్యార్థులను దేశ భవిష్యత్ నిర్మాణ దిశగా తీసుకువెళ్లడంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ల పాత్ర కీలకం" అని పేర్కొన్నారు. గ్రామీణ సమస్యలపై అధ్యయనం జరగాలని, త్యాగధనుల స్ఫూర్తిని కొనసాగించాలని, దేశ సేవకు సిద్ధమైన యువతను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మై భారత్ పోర్టల్ డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేశ్ మాట్లాడుతూ, "జాతీయ సేవా పథకం కార్యక్రమాలు అభినందనీయమైనవి. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా యూత్ పార్లమెంట్, యూత్ ఫెస్టివల్, యువ ఆపద మిత్ర వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వీటిలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు సక్రియంగా పాల్గొనాలి" అని సూచించారు. సభ అధ్యక్షుడు ఆచార్య ఈసం నారాయణ మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో ప్రస్తుతం 356 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు ఉన్నాయని, ప్రతి సంవత్సరం సమాజహిత కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని వాలంటీర్లు మై భారత్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ బ్యానర్ కింద యూత్ పార్లమెంట్ నిర్వహణకు హనుమకొండ జిల్లాలోని విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలకు అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. రాధికతో పాటు, డాక్టర్ రామ్ బాబు, డాక్టర్ జంబు, డాక్టర్ అనిల్, డాక్టర్ ప్రసన్న కుమార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు కళాశాలల ప్రోగ్రామ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం

విజయవాడ : పీపీపీ మోడల్‌లో మెడికల్ కళాశాలల నిర్మాణం వల్ల నష్టం లేదని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మరోసారి స్పష్టం చేశారు. వైసీపీ అసత్య ప్రచారంతో రాద్ధాంతం చేస్తుందని మండిపడ్డారు. మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెస్తే ప్రజలకు మంచి జరుగుతుందని వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 33 యేళ్ల తరువాత మళ్లీ ప్రభుత్వానికి ఆ కళాశాలు చెందుతాయని.. మెడికల్ కళాశాలలు పూర్తి అయితే 1500 సీట్లు వస్తాయని.. ఇందులో 725 సీట్లు పూర్తిగా ఉచితమని ప్రకటించారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద కార్పొరేట్ ఆస్పత్రిలో వైద్యం అందిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రతి చోటా మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు మంత్రి. జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఏదో మాట్లాడుతూ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 108, 104లను ప్రైవేటు వ్యక్తులతో నడిపారని గుర్తుచేసిన మంత్రి.. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పార్టనర్ షిప్‌తో చేస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అసెంబ్లీ కి రా చర్చిద్దాం అంటే వచ్చే ధైర్యం లేదని విమర్శించారు. రిషికొండలో వందల కోట్లు తో భవనాలు నిర్మించారని.. మరి ఈ మెడికల్ కళాశాలలు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ప్రజలు చదువకుండా యువత మేదో సంపత్తిని జగన్ నాశనం చేశారని మండిపడ్డారు. నర్సీపట్నంలో మెడికల్ కళశాలను జగన్ నిర్మించలేదని.. ఐదు వందల కోట్లు అయితే జగన్ ఖర్చు పెట్టింది ఇరవై కోట్లు మాత్రమే అని తెలిపారు. మెడికల్ కళాశాలకు ఆయన ఇచ్చే నిర్వచనం ఏమిటో జగన్‌కే అర్థం కాదంటూ దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే ఈ మెడికల్ కాలేజీల నిర్మాణ పనులు మొదలయ్యాయని పేర్కొన్నారు.

# అంబాల పల్లె దవాఖానలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి చర్యలు : డాక్టర్ ఏ. అప్పయ్య





హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామ పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం)ను జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇటీవల పత్రికల ద్వారా, అలాగే వైద్య సిబ్బంది ద్వారా ఈ కేంద్రంలో విద్యుత్ సరఫరా లోపం, త్రాగునీటి వసతి లేకపోవడం, మౌలిక సదుపాయాల లోటు వంటి సమస్యలు తమ దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఈ తనిఖీ జరిపినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. తనిఖీ సందర్భంగా ఆయన సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బందిని పిలిపించి, విద్యుత్ కనెక్షన్ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైన ఎస్టిమేషన్ సమర్పించాలనీ ఆదేశించారు. విద్యుత్ సమస్యతో పాటు కాంపౌండ్ వాల్ నిర్మాణం, త్రాగునీటి వసతి, ఇతర సదుపాయాల కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ – పల్లె దవాఖానకు వచ్చే ప్రజలకు, ముఖ్యంగా పిల్లలు, గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం జరుగుతుంది అన్నారు. అనంతరం ఆయన వైద్యురాలు డాక్టర్ మానస అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గడిచిన నెలలో జరిగిన ప్రసవాల వివరాలను సమీక్షిస్తూ, మొత్తం 4 డెలివరీల్లో 3 ప్రభుత్వ ఆసుపత్రిలో, 1 ప్రైవేట్ ఆసుపత్రిలో జరిగినట్లు డాక్టర్ మానస వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా, అలాగే సాధారణ కాన్పులకు ప్రాధాన్యత ఇవ్వాలని, గర్భిణీ స్త్రీలు నమోదు అయినప్పటి నుంచే వారికి తగిన వైద్య సూచనలు, అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ సూచించారు. అలాగే ఆయన మంగళ, శుక్రవారాల్లో జరిగే డే డ్రైవ్‌లు, సీజనల్ వ్యాధులు, టిబి, హెచ్ఐవి, లెప్రసీ వంటి వ్యాధులపై అవగాహన కార్యక్రమాల నిర్వహణను సమీక్షించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు కవిత, బి.సరళ, టి. రమాదేవి, జి. ఇందిరా, విద్యుత్ శాఖ సబ్ఇంజనీర్ సతీష్, లైన్‌మెన్ శ్రీనివాస్, హెల్పర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ కేజీబీవీను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా

జై భీమ్ న్యూస్ (వరంగల్)





వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కే.జీ.బీ.వీ)లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించి, కూరల రుచిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనును ఖచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. కేజీబీవీ లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తలుపులు, ఇనుప గ్రిల్స్, టాయిలెట్ల మనమ్మత్తులను, ఆరో ప్లాంట్, కిచెన్ రూఫ్ తదితర పూర్తయిన పనులను కలెక్టర్ పరిశీలించారు. కోతులు వస్తున్నాయని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కోతులు రాకుండా వెంటనే మెష్ ఏర్పాటు చేయాలని డీఈ ను ఆదేశించారు. వారంలో ఒకరోజు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ డేగా నిర్ణయించి ఆరోజు పిల్లలతో అదే భాష రోజు మొత్తం మాట్లాడించాలని, దీనితో వారి వకాబులరీ పెరుగుతుందన్నారు . విద్యార్థులతో ముచ్చటించి వారి పట్టణ సామర్థ్యాన్ని తెలుసుకొని ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యార్థులకు ఏమన్నా సమస్యలు ఉంటే ఏర్పాటు చేసిన కంప్లైంట్ బాక్స్ లో వేయాలన్నారు. క్రీడల కొరకు వాలీబాల్ బాస్కెట్బాల్, ఖో ఖో కోర్టులు కావాలని విద్యార్థులు కలెక్టర్ ను కోరగా, తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తహసిల్దార్ రమేష్, టిఈడబ్ల్యూఐడిసి డి.ఈ అశోక్, జి ఈ సి ఓ ఫ్లోరెన్స్, ఎం.ఈ. ఓ.శ్రీదేవి స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి







జిల్లా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి
కొనుగోలు కేంద్రాల్లో రైతుల కు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలి

జై భీమ్ న్యూస్ (వరంగల్)

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం హన్మకొండలోని డిసిసిబి భవన్ ఆడిటోరియం లో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా సహకార అధికారి నీరజ లతో కలిసి వరంగల్ డివిజన్ లో వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025 -26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని,కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, తేమ శాతాన్ని నిర్ధారించేయంత్రాలు సమకూర్చడం జరుగుతుందని,సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలని, కొనుగోలు సమయంలో ఎప్పటికప్పుడు ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ రైతుల వివరాలు నమోదు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, వైద్య వసతి తదితర మౌలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తమ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి కొనుగోలుకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే గన్ని సంచులు రైతులకు అందించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని ,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని, కొనుగోలు ప్రక్రియలో భాగంగా తేమశాతం యంత్రాలు, టార్పాలిన్లు, త్రాగునీరు, నీడ తదితర విషయాలకు సంబంధించి పి.సి.ఎస్.ఎ.పి. యాప్, గన్ని సంచుల నిర్వహణ కోసం మేనేజ్మెంట్ యాప్, పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆధార్, మొబైల్ నెంబర్ నిర్వహణపై ఓ.పి.ఎం.ఎస్. యాప్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వరి ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ. రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు రూ .2 వేల 369 లుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్ల కు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేయబడిన రైతుల పంట సాగు డేటా ప్రకారం మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, హార్వెస్టర్ వినియోగ సమయంలో ఆర్. పి.ఎం 18-20 ఉండేలా పర్యవేక్షించాలని, ఇలా నిర్దేశిత వేగంతో వినియోగించినట్లయితే తాలు పోయి నాణ్యమైన ధాన్యం వస్తుందని ,హార్వెస్టర్ యంత్రాల వినియోగ సమయంలో నిబంధనలను పాటించాలని, కోతకు వచ్చిన తర్వాత మాత్రమే పంట కోయాలని, బ్లోయర్ యాక్టివ్ మోడ్ లో ఉండాలని ,రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు, సీఓ లు, డిఆర్డీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డా. సమీనా ఆఫ్రిన్‌కు డాక్టరేట్

జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)



కాకతీయ విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగ పరిశోధకురాలు సమీనా అఫ్రిన్ కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్. సమీనా అఫ్రిన్ "ఏ స్టడీ ఆన్ ఎనాలిటిక్ హిరారచాయ్ ప్రాసెస్ (ఏ.హెచ్.పి) అండ్ ఫజియ్ ఎనాలిటిక్ హిరారచాయ్ ప్రాసెస్ (ఎఫ్.ఏ.హెచ్.పి) ఇన్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ ఇన్ ట్రాన్స్పోర్టేషన్ ప్రోబ్లమ్స్ " విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్. ఎం.తిరుమలదేవి పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్.సమీనా అఫ్రిన్ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# ఆఫ్ మరధాన్ పోస్టర్ ఆవిష్కరణ




జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)

క్రెడాయి అద్వర్యం, తెలంగాణా రన్నర్స్, వరంగల్ రన్నర్స్ సంయక్తంగా నిర్వహించు - వరంగల్ ట్రై సిటి లో "హాఫ్ మరధాన్" కు సంబందించిన పోస్టర్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు, నవంబర్ 23 వ తేదిన: (ఆదివారం) హన్మకొండ కాళోజి క్షేత్రం నుంచి, తిరిగి కాళోజి కళాక్షేత్రం వరకు ఉంటుంది అని నిర్వాహకులు తెలిపారు.

## ఆర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారా?

ఆర్థరైటిస్ సమస్య వయసుతో సంబంధం లేకుండా అందర్నీ వేధిస్తుంది. ఇది ఒక కీళ్ల సమస్య. ప్రస్తుతం ఈ వ్యాధి అన్ని వయసుల వారిని వేధిస్తోంది. అయితే ఈ సమస్య నుంచి బయటపడాలి అంటే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఆలస్యం చేయకుండా ఆర్థరైటిస్ పేషెంట్లు తమ ఆహారంలో ఏయే విషయాలను నివారించాలో తెలుసుకుందాం. తీపి పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు మరింత పెరుగుతాయి .తరచుగా కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే అధిక చక్కెర కంటెంట్ ఉన్న ఆహారాన్ని తినకూడదు. చాక్లెట్, మిఠాయి,తియ్యటి పానీయాలకు దూరంగా ఉండాలి. జంక్ ఫుడ్స్ ఆరోగ్యానికి చాలా హానికరం.శుద్ధి చేసిన ఆహార ధాన్యాలు జంక్ ఫుడ్స్ లో వినియోగిస్తారు. ఇది కీళ్ళనొప్పుల నొప్పి మరియు వాపును మరింత పెంచుతుంది. కీళ్లనొప్పులు ఉన్న రోగులు అలాంటి ఆహారాన్ని తినకుండా ఉండాలి.ఎక్కువ ఆల్కహాల్ తాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇది కాకుండా క్రమం తప్పకుండా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ నొప్పి కూడా పెరుగుతుంది. ఇప్పటికే కీళ్లనొప్పులు ఉన్నవారికి, మద్యం సేవించడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతుంది.ఏదైనా అతిగా తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది.

# కే.యూ క్యాంపస్ లో ఎం.సి.ఏ కోర్స్ ఖాళీ సీట్ల భర్తీ కీ అవకాశం

జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)

తెలంగాణ ఐసెట్ - 2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, 2025-26 విద్యా సంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం, క్యాంపస్ లోని ఎం.సి.ఏ కోర్సులలో కొన్ని సీట్ లు ఉన్నాయి అని. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో 17 అక్టోబర్ 2025 నుండి 21 అక్టోబర్ 2025 వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఎం.సి.ఏ కోర్సులలో సీట్ లు రాని అభ్యర్థులు ఈ కళాశాలలో హాజరు కావచ్చు అని, సీట్ ల ఖాళీల వివరాలు కాంపస్ లోని ప్రిన్సిపాల్ ఆఫీస్ కార్యాలయం లో, నోటీసు బోర్డు మరియు %స్త్రఱఎెవ్.అఱఎ.ఱఅ% వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అడ్మిషన్లు టీజీ.ఐసెట్ - 2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయి అని కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# కే.గీతకు డాక్టరేట్ పట్టా

జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)



కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ పరిశోధకురాలు కే.గీత కు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు, డాక్టర్ కే.గీత "ఫెయిర్స్ అండ్ ఫెస్టివల్స్ ఇన్ తెలంగాణ - ఏ స్టడీ " అనే అంశంపై చరిత్ర విభాగం రిటైర్డ్ ఆచార్యులు ఆచార్య ఎస్ శ్రీనాథ్ పర్యవేక్షణలో తన సిద్ధాంత గ్రంథాన్ని పూర్తి చేశారు. హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన డాక్టర్. గీత ప్రస్తుతం నిర్మల్ జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. డాక్టర్ కే.గీత ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ఆర్థిక సాయం మాత్రమే పేదరిక నిర్మూలన కాదు ఆత్మగౌరవంతో వారు ఎదిగేలా చేయాలి

## అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంపై బాబు

**అమరావతి,అక్టోబరు17 (జై భీమ్ న్యూస్):**

పేదరిక నిర్మూలన అంటే కేవలం ఆర్థిక సాయం చేయడం కాదని... వారి ఆత్మగౌరవాన్ని కాపాడటం, ఎదగడానికి అవకాశాలను కల్పించడమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సంద్భంగా సామాజిక మాద్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. పేదరిక నిర్మూలన కోసం కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచి పనిచేస్తోందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ఇస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనే లక్ష్యంగా చేపట్టిన పీ4 కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర విజన్ 2047 లోని ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు కూటమి ప్రభుత్వం మొదటి రోజు నుంచి పనిచేస్తోంది. 16 నెలల్లో 1 లక్ష కోట్ల రూపాయలకు మించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా నెలనెలా రూ.2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 207 'అన్న క్యాంటీన్లు' పునఃప్రారంభించి 5 రూపాయలకే పేదల ఆకలి తీరుస్తున్నాం. 'దీపం 2.0' పథకంతో పేదింటి మహిళలకు ఏడాదికి 3 ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. పేదింటి పిల్లలు చదువుకుని వృద్ధిలోకి రావాలన్న లక్ష్యంతో ఇంట్లో ఎంత మంది చదువుతుంటే అంతమందికి 'తల్లికి వందనం' కింద ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నాం. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద మొదటి విడతగా రూ.7,000లు జమ చేశాం. 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.246 కోట్లు, ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమం కింద రూ.435 కోట్లు ఇచ్చాం. ఇలా సంక్షేమ పథకాలు ఇస్తూనే పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎంచుకున్న మార్గమే 'పి-4 జీరో పావర్టీ' కార్యక్రమం. అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం సందర్భంగా ఈ లక్ష్యానికి మనందరం పునరంకితమవుదాం అని పిలుపునిస్తూ.... పీ-4 కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను' అంటూ సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు

**ఆర్ . కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి**



**హైదరాబాద్,అక్టోబర్17(జై భీమ్ న్యూస్) :**

బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండిరగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## పేదరిక నిర్మూలనకై మహిళలు ప్రత్యేక చోరవ చూపాలి

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

నేడు అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ ఆదేశాల మేరకు రంగశాయి పేట లోని, మహిళా స్వశక్తి భవన్, వరంగల్ లో పేదరిక నిర్మూలన అంశంపై, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్ పాల్గొని మాట్లాడుతూ "పేదరిక నిర్మూలనలో మహిళలు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. నిరక్షరాస్యత, నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోక పోవడం వల్లనే పేదరికం పెరుగుతుంది అని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడడానికి స్వయం ఉపాధి పథకాలను అనుసరించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలపడి మహిళా సాధికారతకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.డబ్ల్యు.సి మెంబర్ దామోదర్, కాకతీయ సేవా సమితి ప్రెసిడెంట్ మండల నరసింహ రాములు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.మల్లారెడ్డి, సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మహిళా కార్యదర్శి విజయ కుమారి, కరుణాకర్, కేడల పద్మ, జగ్గారావు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, పూర్ణచందర్, వీరస్వామి, సత్యనారాయణ వివిధ మహిళా సంఘాల గ్రూపులు, తదితరులు పాల్గొన్నారు.



## భవిత సెంటర్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు

**పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచనలు**

**ప్రత్యేక అవసరాల విద్యార్థులతో సంభాషణ**





**వరంగల్ జై భీమ్ న్యూస్)**

ఎల్.బి.నగర్ మౌలాలి ప్రాథమిక పాఠశాలలో గల భవిత సెంటర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జరుగుతున్న భవన మరమ్మతు పనులను పరిశీలించి, త్వరితగతిన మరియు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. తరువాత ఆయన ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులు (సిడబ్ల్యూఎస్ఎన్)తో మాట్లాడి, వారి అభ్యాసం, అవసరాలు గురించి తెలుసుకున్నారు. అనంతరం మౌలాలి ప్రాథమిక పాఠశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీ పాఠశాలను సందర్శించి, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, సెలవు పత్రాలు, విద్యార్థుల హాజరు, తల్లిదండ్రుల సమావేశాల రికార్డులు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులకు పాఠశాల నిర్వహణ, బోధన ప్రమాణాలపై తగిన సూచనలు అందజేశారు. భవిత సెంటర్ మరమ్మతు పనులను మరో 15 రోజుల్లో తిరిగి పరిశీలిస్తానని, త్వరలోనే జిల్లా కలెక్టర్ కూడా తనిఖీ చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఆఫీసర్, సమ్మిళిత విద్యా జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనీవాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు జయబాల రెడ్డి, మౌలాలి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోసెఫ్, భవిత సెంటర్ సమ్మిళిత విద్యా ఉపాధ్యాయులు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకు పట్టుబడ్డ పరిగి అవినీతి చేప

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పరిగి లో ఫారెస్ట్ కార్యాలయంలో %ాజదీ% దాడులు, 40000 వేలు లంచం తీసు కుంటూ %ాజదీ% చిక్కిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు మొయినోద్దీన్, సాయి కుమార్, వారి డ్రైవర్ బాలకృష్ణ. ఒక కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్ 40000 వేలు డిమాండ్ చేసిన అధికారులు. %ళి21:35, 17/10/ 20 25 రి ఛీుస్త్రవంష్ట్ర మీుఖుఎ ఖబ%: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి.




## తిరుపతి కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

**తిరుపతి,అక్టోబరు17 (జై భీమ్ న్యూస్):**

తిరుపతి కలెక్టరేట్‌ను బాంబులతో పేల్చేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలు, పరిసర ప్రాంతాలను పరిశీలించింది. కలెక్టర్ ఛాంబర్‌తో పాటు కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన గదులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధరించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయ అధికారిక మెయిల్‌కు తమిళనాడు నుంచి బెదిరింపు మెయిల్ వచ్చినట్టు గుర్తించారు. గడచిన 15 రోజులుగా బాంబు బెదిరింపుల మెయిల్స్ వరుసగా రావడం కలకలం రేపుతోంది.

## తిరుమల లడ్డూ ధరల పెంపు అబద్ధం

**దుష్ప్రచారాలను భక్తులు నమ్మవద్దు**

**కొందరు కావాలనే అసత్యప్రచారాలు**

**మండిపడ్డ టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు**

**తిరుమల,అక్టోబరు17 (జై భీమ్ న్యూస్):**

శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అబద్దాలు ప్రచారం చేయడంపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రతో ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. లడ్డూ ప్రసాదం ధరల పెంపు వార్తలు పూర్తి అసత్యాలని, ఆధారాలు లేనివని ఆయన ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ... ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీకి లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నాయుడు పేర్కొన్నారు.

## మీ అబ్బాయికి ప్రమాదం జరిగింది

**వృద్ధురాలిని మోసం చేసి 35లక్షలు మాయం**

**హైదరాబాద్,అక్టోబరు17 (జై భీమ్ న్యూస్) :**

డిజిటల్ యుగం కావడంతో దొంగలు.. సైబర్ కేటుగాళ్ల అవతారం ఎత్తారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాల సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా మన అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. చదువుకున్న వాళ్లు, వృద్ధులు, మహిళలు, యువకులు ఇలా అన్ని వర్గాల వారిని సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారు. 'మీ కొడుక్కి ప్రమాదం జరిగిందంటూ' తాజాగా ఓ మహిళ నుంచి లక్షల్లో డబ్బులను సైబర్ నేరగాళ్లు కాజేశారు. హైదరాబాద్ నగరంలో 61 ఏళ్ల వృద్ధురాలు నివాసం ఉంటుంది. ఆమె కొడుకు లండన్ నగరంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తాజాగా స్టీవ్ అనే వ్యక్తి ఆ పెద్దావిడకు వాట్సాప్ కాల్ చేశాడు. తాను లండన్ లో వైద్యుడిగా పని చేస్తున్నాను అంటూ పరిచయం చేసుకున్నాడు. లండన్ విమానాశ్రయంలో ఆమె కుమారుడికి ప్రమాదం జరిగిందని, తలకు బలమైన గాయమైందని సైబర్ నేరగాళ్లు చెప్పారు. అంతేకాక లగేజ్ మిస్ అవ్వడంతో ఎలాంటి ఐడెంటిటీ లేదని, ఆసుపత్రిలో వైద్యులు చేర్చుకోవట్లేదని చెప్పిన నేరగాళ్లు ఆమెను భయపెట్టారు. దీంతో ఎలాగైనా తన కుమారుడికి చికిత్స అందించాలని విడతల వారీగా రూ. 35.23లక్షలు వృద్ధురాలు ఆ కేటుగాళ్లకు పంపింది. తన కొడుకు ఎలా ఉన్నాడో చూసేందుకు ఫొటో, వీడియో పంపించాలని కోరగా.. కాల్ చేసిన వ్యక్తి అందుకు ఒప్పుకోలేదు. అనుమానం వచ్చిన బాధితురాలు కుమారుడి నెంబర్ కు కాల్ చేసింది. తాను క్షేమంగా ఉన్నానని, ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడంతో మోసపోయానని గ్రహించిన వృద్ధురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సి.పి.ఆర్‌పై అవగాహనతో గుండెపోటు నుంచి ప్రాణాలను రక్షించవచ్చు

**కే.యూ వీ.సీ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి**

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

వరంగల్, అక్టోబర్ 17 – "సి.పి.ఆర్ (హృదయ–శ్వాస పునరుద్ధరణ) పై ప్రజల్లో అవగాహన పెంపొందితే, గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతుంది," అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో, మెంబెర్ ఇన్‌చార్జ్ ఆచార్య ఎన్. ప్రసాద్ సమన్వయంతో, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో సి.పి.ఆర్ అవగాహన కార్యక్రమం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ, "సి.పి.ఆర్ ద్వారా మనుగడ శాతం గణనీయంగా పెరుగుతుంది. ఇది శాస్త్రీయంగా నిరూపితమైన పద్ధతి. అత్యవసర సేవలు చేరుకునేలోపు సి.పి.ఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చు," అన్నారు. అలాగే, ప్రజా ఆరోగ్య పరంగా ప్రతి ఒక్కరికి సి.పి.ఆర్ పై ప్రాథమిక అవగాహన ఉండాలని సూచించారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారతదేశంలో అత్యవసర సహాయం చేరడంలో ఆలస్యం జరుగుతోందని, అటువంటి పరిస్థితుల్లో తక్షణ సి.పి.ఆర్ చర్యలు కీలకమని ఆయన పేర్కొన్నారు. "గుండెపోటు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో రోగి స్పందన, కదలిక ఆధారంగా వెంటనే సి.పి.ఆర్ ప్రారంభించాలి. అనంతరం 108 కి కాల్ చేసి, అవసరమైతే షాక్ (డిఫిబ్రిలేటర్) ఇవ్వాలి, అంబులెన్స్ సాయాన్ని వెంటనే పొందాలి," అని డాక్టర్ శ్రీనివాస్ వివరించారు. తరువాత విద్యార్థులు, ఉద్యోగులు సి.పి.ఆర్ పరికరంపై ప్రాక్టీస్ నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో డాక్టర్ ఆర్. శ్రీనివాస్‌కు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేసి సన్మానించారు.



# బీసీ బిల్లును అడ్డుకున్న పాపం బీజేపీదే

**బిల్లును అడ్డుకోవడంవల్లనే బీసీ బంద్**
**బంద్‌కు పూర్తి బాధ్యత బీజేపీదే**
**దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి**
**బిజెపిని డిమాండ్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి**



**ఖమ్మం,అక్టోబర్17(జై భీమ్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండిరగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడిరచారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ విరీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడిరచారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండిరగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు. సింగరేణి కార్మికులకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దీపావళి శు భాకాంక్షలు తెలిపారు.

# 19న విడుదల కానున్న టిటిడి జనవరి కోటా

**ఆర్జిత సేవలకు ఆన్‌లైన్ లో విడుదల**

**తిరుమల, అక్టోబర్17(జై భీమ్ న్యూస్) :**

వచ్చే ఏడాది జనవరి నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవల కోటా టికెట్లు, అంగ ప్రదక్షిణ టోకెన్లను ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం అక్టోబర్ 21వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందినవారు అక్టోబర్ 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్లను ఈనెల 23న ఉదయం పది 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా కూడా 23 మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్ అందుబాటులో ఉండనుంది. శ్రీవాని ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 11 గంటలకు, వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్ల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 25న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. శ్రీవారి ఆర్జిత, దర్శన టికెట్లను వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తితిదే ఓ ప్రకటనలో తెలిపింది.

# మారుమూల గ్రామాలకు సైతం నెట్ సేవలు

**రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ బలోపేతం**
**కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడి**

**న్యూఢిల్లీ, అక్టోబరు17 (జై భీమ్ న్యూస్) :**



భారతదేశంలో ప్రతి మారుమూల గ్రామానికి భారత్ నెట్ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఒక ప్రాంతంలో పరిశ్రమలు రావడానికి కావలిసిన ఎకో సిస్టమ్స్ అభివృద్ధి చేయడానికి అనేక రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఒకసారి ఎకో సిస్టమ్ ఏర్పాటు అయిన తర్వాత రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. శుక్రవారం ఢల్లీలో విలేకరులతో పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. ఖర్చులు ఎక్కువగా ఉండి, ఆదాయం తక్కువగా ఉండే పోస్టల్ డిపార్ట్‌మెంట్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడిరచారు. రూ.5 వేల కోట్ల నిధులతో పోస్టల్ సంస్థ నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే కాలంలో పోస్టల్ సంస్థను ఆదాయం అందించే సంస్థగా తీర్చిదిద్దుతామని పెమ్మసాని చంద్రశేఖర్ ఉద్ఘాటించారు.ప్రస్తుతం గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటైన తర్వాత చాలా సంస్థలు ఆ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నాయని వివరించారు. బెంగళూర్ లాంటి ప్రాంతాల్లో ఒక ఎకో సిస్టం ఏర్పాటైందని.. ఆ ప్రాంతంతో విశాఖపట్నానికి పోలిక అవసరం లేదని స్పష్టం చేశారు. పోస్టల్, బీఎస్ఎన్ఎల్, తదితర సంస్థలను కామన్ మ్యాన్‌కు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచడానికి దాదాపుగా 20 వేల కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వినియోగదారుల భద్రత కోసం సంచార్ సాతి యాప్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. టెలికాం వినియోగదారులను ÷నాన్షియల్ ఫ్రాడ్‌ల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ఆంధ్రాలో జెఎసి

**బిసి బిల్లుపై మోడీతో బాబు మాట్లాడాలి**
**26న మరోమారు సమావేశమై జెఎసి ఏర్పాటుకు నిర్ణయం**

**విజయవాడ, అక్టోబరు17 (జై భీమ్ న్యూస్) :**

పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బ్జడెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

# లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

**ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు**
**భారీగా ఆయుధాలు అప్పగింత**
**వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం**

**రాయపూర్,అక్టోబర్17(జై భీమ్ న్యూస్) :**

మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే%-%47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడిరచారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

# తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన మరియు వినతి పత్రం

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

అక్టోబర్ 7 2025 రోజున భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ బెంచ్ మీద లాయర్ వాదనలు వింటున్న సమయంలో, రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరిన దాడికి పాల్పడ్డాడు అని దోమ ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ.. చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది, ఈ దాడి ఆ ప్రజాస్వామిక స్ఫూర్తి, రాజ్యాంగం, మీద జరిగిన దాడిగానే ఉన్నది, ఈ దాడి సమస్త భారతీయులను దృక్భంతికి గురిచేసింది, దళిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసింది అందువల్ల దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు, దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయి అని వాపోయారు. అందుకే అహంకారపూరితంగా ఈ దాడికి తెగబడ్డారు కావున ఈ దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి, అలాగే దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా ఈ ఘటన మీద సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి అందుకోసం సుప్రీంకోర్టులో అనుభవం కలిగిన ప్రజాసామానికి దృక్పథం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించాలి. అలాగే ఇలాంటి ఘటనలో ఉన్నత న్యాయస్థానాల్లో పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి అని ఈ డిమాండ్లను తక్షణమే పరిగణలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కోరుతున్నాము అని అన్నారు. ఈ డిమాండ్ తో ఈరోజు స్థానిక కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ దోమ మండలం కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దోమ మండల అధ్యక్షులు బందయ్య దోమ మండల ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి మొగులయ్య గౌడ్ బిజెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేష్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు లక్ష్మణ్ నరసింహులు దోర్నాలపల్లి శ్రీనివాస్ టి శ్రీనివాస్ కే నర్సింలు దోమ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాల్లో యువతకు భాగస్వామ్యం

**సేనతో సేనాని పేరిట వినూత్న కార్యక్రమం.. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**

**అమరావతి,అక్టోబరు17 (జై భీమ్ న్యూస్) :**

రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 'సేనతో సేనాని - మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు ఖీఖీ కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణులు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్ఫరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.




# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి. ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శు భ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.




## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి. అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.